

# ఇండియాఫస్ట్ లైఫ్ ‘‘ఇన్సూరెన్స్ ఖాతా’’ ప్లాన్

(నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్)

A Joint Venture of

Bank of Baroda

Legal & General

Andhra Bank

IndiaFirst
LIFE INSURANCE

## మీరు చదవడం ప్రారంభించే ముందు

**ముఖ్య గమనిక**

ఇండియాఫస్ట్ లైఫ్ ''ఇన్సూరెన్స్ ఖాతా'' ప్లాన్‌ని బ్రోచర్ అంతటా ప్లాన్‌గా ప్రస్తావించడం జరుగుతుంది.

**ఈ బ్రౌచర్ మీకు ఎలా సాయపడుతుంది?**

**ఈ** బ్రౌచర్ మీ పాలసీ తన జీవిత కాలమంతా ఎలా పని చేస్తుందో అన్న వివరాలని మీకు అందిస్తుంది. వివరాలని అందించేందుకు ఇది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంట్

**మీరు అర్థం చేసుకోడానికి సహాయపడుతుంది**

వీలైనంత సులువుగా మీకు అర్థం అయ్యేలా వివరించడానికి మేము ఎంతో ప్రయత్నించాము; అయినప్పటికీ మీరు కొన్ని తెలియని పదాలని గమనించవచ్చు, ఎక్కడ వీలైతే, అక్కడ మేము వివరిస్తున్నాము. మీరు సులువుగా అర్థం చేసుకోడానికి మేము ఎంతో సులువైన భాషని ఉపయోగించాము మరియు ఈ ఇన్సూరెన్స్ ప్లాన్‌ని కొనుగోలు చేసేందుకు ఈ బ్రౌచర్‌ని చదవడం ప్రారంభించడం మంచి ఆరంభమని మా నమ్మకం.

## విషయాలు


| | పేజీ నం. |
|---|---|
| పరిచయం | 2 |
| ఎగ్జిక్యూటివ్ సారాంశం | 2 |
| 1. ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖాతా ప్లాన్ గురించి | 2 |
| 2. పాలసీ వ్యవధి | 2 |
| 3. ప్రీమియం చెల్లింపు పద్ధతులు | 2 |
| 4. లైఫ్ అష్యూర్డ్ ఎవరు | 2 |
| 5. నామినీ ఎవరు | 3 |
| 6. మీరు పెట్టుబడిపెట్టగల సొమ్ము | 3 |
| 7. జీవిత బీమా | 3 |
| 8. డెత్ బెనిఫిట్ | 3 |
| 9. మెచ్యూరిటీ బెనిఫిట్ | 3 |
| 10. పన్ను మినహాయింపులు | 3 |
| 11. సరెండర్ బెనిఫిట్ | 3 |
| 12. మీ పాలసీని రద్దుచేయుట | 4 |
| 13. లోన్ బెనిఫిట్ | 4 |
| 14. లైఫ్ అష్యూర్డ్ ఆత్మహత్య | 4 |
| 15. మీరు ఈ పాలసీని ఎలా సద్వినియోగం చేసుకోవచ్చు | 4 |
| 16. రిబేటు నిషేధం | 8 |
| 17. మోసం మరియు తప్పుగా సమర్పించుట | 8 |
| 18. ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ గురించి | 8 |
| అనుబంధం – ఎ – | 8 |

## పరిచయం

### పొదుపులు సరళీకృతం చేయబడ్డాయి!

మీరు మీ కుటుంబ సంతోషానికి మూల స్తంభంగా ఉంటారు. మీ కుటుంబ సభ్యులు రోజువారి సౌకర్యాల కోసం మీపై ఆధారపడటమే కాకుండా, వాళ్ళ కలలను సాకారం చేసుకునేందుకు కూడా మీపై ఆధారపడతారు. వాళ్ళ కలలను నిజం చేసేందుకు మీరు కష్టపడి పనిచేయడమే కాకుండా, సంపాదించిన ప్రతీ పైసాకు మీరు విలువ ఇస్తారు మరియు దాన్ని సర్వోత్తమంగా ఉపయోగించాలనుకుంటారు.

మీకు సమర్పిస్తున్నాము ఇండియాఫస్ట్ లైఫ్ ''ఇన్సూరెన్స్ ఖాతా'' ప్లాన్, ఇది మైక్రో ఇన్సూరెన్స్, రిటర్న్ ఆఫ్ ప్రీమియం గల టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాన్. ఈ ఓవర్ ది కౌంటర్ ప్రొడక్ట్ రెండిటి విషయంలో జాగ్రత్త తీసుకుంటుంది: ఒకవేళ మీరు అకాల మరణం చెందితే మీ కుటుంబ అవసరాలను తీర్చుతుంది మరియు అవాంఛనీయ సంఘటన ఏదీ కలగకపోతే మీ డబ్బు మీకు సురక్షితంగా వపసు అందేలా రక్షణ కల్పిస్తుంది.

ఈ ప్లాన్‌తో మీ డబ్బుకు మరియు మీ కుటుంబ సభ్యులకు మునుపెన్నడూ లేని విధంగా భద్రత కల్పించండి!

## ఎగ్జిక్యూటివ్ సారాంశం

### ముఖ్య ప్రత్యేకతలు

- మీ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ ప్లాన్ రూపొందించబడింది.
- మేము మీ ప్రీమియం వాపసు ఇస్తాము! – అంతా సవ్యంగా జరిగితే మీరు చెల్లించిన ప్రీమియం మొత్తం మీరు వాపసు పొందుతారు.
- నిశ్చింతగా ఉండండి, ఎందుకంటే ప్రయోజనాల ఖచ్చితమైన మొత్తం ఎంతో మీకు ఆరంభంలోనే  తెలుస్తుంది కాబట్టి.
- ప్లాన్‌ని సరళంగా అర్థంచేసుకోవచ్చు మరియు కొనడం సులభం.
- సింగిల్ ప్రీమియం ద్వారా చెల్లించండి మరియు మీరు కోరుకున్న విధంగా 5/7/10 సంవత్సరాలకు కవరేజి పొందండి.
- సింగిల్ ప్రీమియం ఒకసారి లేదా మీ సామర్థ్యం ప్రకారం మీ బీమాను పెంచుకునేందుకు అనేక సార్లు ప్రీమియం చెల్లించండి.
- ప్రతీ సింగిల్ ప్రీమియంతో కొత్త పాలసీ జారీచేయబడుతుంది.

### 1. ఇండియాఫస్ట్ లైఫ్ ''ఇన్సూరెన్స్ ఖాతా'' ప్లాన్ అంటే ఏమిటి?

ఇండియాఫస్ట్ లైఫ్ ''ఇన్సూరెన్స్ ఖాతా'' ప్లాన్ అనేది నాన్-లింక్‌డ్, నాన్-పార్టిసిపేటింగ్, ప్రీమియం వాపసుతో టర్మ్ అష్యూరెన్స్ ప్లాన్. ఒకవేళ పాలసీ వ్యవధి ముగిసేంత వరకు లైఫ్ అష్యూర్‌డ్ జీవించివుంటే చెల్లించిన మొత్తం ప్రీమియం (సర్వీసు ట్యాక్స్ మినహా) వాపసుతో పాటు కుటుంబానికి జీవిత బీమా రూపంలో ఆర్థిక రక్షణ కల్పించేందుకు ప్లాన్ రూపొందించబడింది.

అష్యూర్‌డ్ బెనిఫిట్స్‌పై ఈ ప్లాన్ పనిచేస్తుంది కాబట్టి, మీకు కలిగే ప్రయోజనాలు ఏమిటో మీరు పాలసీని కొనడానికి ముందే మీకు తెలుస్తాయి. సరసమైన ధరకు రక్షణ ఖచ్చితంగా కలిగే అదనపు ప్రయోజనం. 25 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల, రెడీమేడ్, కొనడం సులభంగా ఉండే బీమా కోసం చూస్తున్న వ్యక్తులు ఈ పాలసీని కొనవచ్చు.

### 2. పాలసీ వ్యవధి ఎంత?

మీరు పాలసీని 5 సంవత్సరాలు, 7 సంవత్సరాలు లేదా 10 సంవత్సరాలకు కొనవచ్చు.

### 3. పాలసీలో లభించే ప్రీమియం చెల్లింపు పద్ధతులు ఏమిటి?

పాలసీలో లభించే ప్రీమియం చెల్లింపు పద్ధతి సింగిల్ ప్రీమియం.

### 4. లైఫ్ అష్యూర్డ్ అంటే ఎవరు?

లైఫ్ అష్యూర్డ్ అంటే ఎవరి జీవితంపై పాలసీ జారీచేయబడిందో ఆ వ్యక్తి. పాలసీ ప్రారంభమైన తేదీన రిస్కు కవర్ ప్రారంభమవుతుంది. లైఫ్ అష్యూర్డ్ చనిపోతే, బెనిఫిట్ చెల్లించబడుతుంది. ఒకవేళ లైఫ్ అష్యూర్డ్ కనుక పాలసీ వ్యవధి ముగిసేంత వరకు జీవించివుంటే, చెల్లించిన ప్రీమియం మొత్తం (సర్వీసు ట్యాక్స్ మినహా) వాపసు చెల్లించబడుతుంది. ఏ వ్యక్తి అయినా లైఫ్ అష్యూర్డ్ కావచ్చు –

| | |
|---|---|
| పాలసీ తీసుకునే నాటికి కనీస వయస్సు | గత పుట్టిన తేదీ నాటికి 25 సంవత్సరాల వయస్సు |
| పాలసీ తీసుకునే నాటికి గరిష్ఠ వయస్సు | గత పుట్టిన తేదీ నాటికి 50 సంవత్సరాల వయస్సు |
| మెచ్యూరిటి నాటికి గరిష్ఠ వయస్సు | గత పుట్టిన తేదీ నాటికి 60 సంవత్సరాల వయస్సు |

## 5. నామినీ అంటే ఎవరు?

ఒకవేళ లైఫ్ అష్యూర్డ్ దురదృష్టవశాత్తూ చనిపోతే డెత్ బెనిఫిట్‌ని పొందే వ్యక్తే నామినీ. లైఫ్ అష్యూర్డ్‌గా ఉన్న మీరు నామినీని నియమిస్తారు. నామినేషన్ బీమా చట్టం 1938లోని సెక్షన్ 39 యొక్క, ఎప్పటికప్పుడు దానికి చేసిన సవరణలు, నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.

## 6. పాలసీలో మీరు ప్రీమియం ఎంత చెల్లించగలరు?

కనీసం ₹500 నుంచి గరిష్టంగా ₹15,000 వరకు మొత్తాన్ని ప్రీమియంగా ఒకేసారి చెల్లించడం ద్వారా మీరు ఈ పాలసీని కొనవచ్చు.

| సింగిల్ ప్రీమియం | |
|---|---|
| కనీసం (₹) | గరిష్టం (₹) |
| 500 | 15,000 |

## 7. ఈ ప్లాన్‌లో లభించే జీవిత బీమా ఎంత?

మీరు మీ అవసరాలను బట్టి ఈ కింద ఇవ్వబడిన పట్టిక నుంచి జీవిత బీమాను ఎంచుకోవచ్చు. ఒక్కో పాలసీకి కనీస/గరిష్ట బీమా మొత్తం ఈ కింద ఇవ్వబడింది.

| | |
|---|---|
| కనీస బీమా సొమ్ము | Rs. 2,500 |
| గరిష్ట బీమా సొమ్ము | Rs. 1,50,000 |

## 8. ఒకవేళ లైఫ్ అష్యూర్డ్ చనిపోతే ఏమవుతుంది?

లైఫ్ అష్యూర్డ్ దురదృష్టవశాత్తూ చనిపోతే నామినీకి/నియుక్తునికి/చట్టబద్ధ వారసునికి ఏక మొత్తం ఈ కింది పట్టిక ప్రకారం చెల్లించబడుతుంది.

| | |
|---|---|
| డెత్ బెనిఫిట్ | మరణించినప్పుడు చెల్లింబడుతుందని హామీ ఇచ్చిన పూర్తి సొమ్ము |

మరణించినప్పుడు చెల్లింబడుతుందని హామీ ఇచ్చిన పూర్తి సొమ్ము అంటే మరణం సంభవించినప్పుడు చెల్లించబడే బీమా సొమ్ము అని అర్థం మరియు ఈ కింది పట్టిక ప్రకారం నిర్ధారించబడుతుంది:

| ప్రవేశించే నాటికి వయస్సు | పాలసీ వ్యవధి | | |
|---|---|---|---|
| 25 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు | 10 | 7 | 5 |
| డెత్ బెనిఫిట్ | 10*SP | 7*SP | 5*SP |

ఎస్‌పి = సింగిల్ ప్రీమియం

## 9. పాలసీ వ్యవధి ముగిసినప్పుడు మీకు లభించేది ఎంత?

పాలసీ వ్యవధి ముగిసేంత వరకు లైఫ్ అష్యూర్డ్ జీవించివుంటే, మెచ్యూరిటీ సమయంలో గ్యారంటీడ్ అష్యూర్డ్ బెనిఫిట్‌ని పాలసీదారు అందుకుంటారు, అప్పటి వరకు అతను చెల్లించిన ప్రీమియం మొత్తం, సర్వీసు ట్యాక్స్ మినహా (ఏదైనా ఉంటే) వాపసు ఇవ్వబడుతుంది.

| | |
|---|---|
| మెచ్యూరిటీ సమయంలో గ్యారంటీడ్ అష్యూర్డ్ బెనిఫిట్ | చెల్లించిన మొత్తం ప్రీమియం (సర్వీసు ట్యాక్స్ మినహా) |

## 10. ఈ ప్లాన్‌లో లభించే పన్ను మినహాయింపులు ఏమిటి?

చెల్లించిన ప్రీమియంలపై మరియు అందుకున్న బెనిఫిట్స్‌పై పన్ను మినహాయింపులు అప్పుడు అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టాల ప్రకారం ఉంటాయి. ప్రభుత్వ పన్ను చట్టాల ప్రకారం ఇవి ఎప్పటికప్పుడు మార్పుకు లోబడి ఉంటాయి. పాలసీని కొనడానికి ముందు దయచేసి మీ ట్యాక్స్ కన్సల్టెంట్‌ని సంప్రదించండి.

## 11. మీరు మీ పాలసీని సరెండర్ చేయవచ్చా?

చేసుకోవచ్చు. మీరు మీ పాలసీని సరెండర్ చేసేలా మేము ప్రోత్సహించకపోయినప్పటికీ, ఒకవేళ అత్యవసరమైతే దీన్ని వెంటనే నగదులోకి మార్చుకోవడానికి సరెండర్ చేయవచ్చు.

ప్రీమియంని చెల్లించిన తరువాత పాలసీ వ్యవధిలో ఏ సమయంలోనైనా మీరు పాలసీని సరెండర్ చేయవచ్చు. పెయిడ్ అప్ విలువ సమీకరించుకున్న తరువాత పాలసీ వ్యవధిలో ఏ సమయంలోనైనా పాలసీదారు పాలసీని సరెండర్ చేస్తే, సరెండర్ విలువను పాలసీ చెల్లిస్తుంది. జారీచేయబడిన వెంటనే పాలసీ పెయిడ్ విలువను సమీకరించుకుంటుంది.

సరెండర్ చేసినప్పుడు చెల్లించబడే మొత్తం గ్యారంటీడ్ సరెండర్ వ్యాల్యూ (జిఎస్‌వి) లేదా స్పెషల్ సరెండర్ వ్యాల్యూ (ఎస్ఎస్‌వి) యొక్క అత్యధికం అవుతుంది. పాలసీని సరెండర్ చేసిన సంవత్సరం మరియు పాలసీ వ్యవధిపై జిఎస్‌వి ఫ్యాక్టర్స్ ఆధారపడి ఉంటాయి. సర్వీసు ట్యాక్స్, అదనపు ప్రీమియం మినహా, ఏవైనా ఉంటే, చెల్లించిన మొత్తం ప్రీమియంపై జిఎస్‌వి ఫ్యాక్టర్స్ వర్తింపజేయబడతాయి (జిఎస్‌వి ఫ్యాక్టర్ పట్టిక కోసం అనుబంధం I చూడండి). ఎస్ఎస్‌వి ఫ్యాక్టర్‌ని పెయిడ్-అప్ విలువతో గుణించగా వచ్చినది ఎస్ఎస్‌వి అవుతుంది. జిఎస్‌వి ఫ్యాక్టర్స్‌ని మా వెబ్‌సైట్ www.indiafirstlife.com లో చూడవచ్చు. ఐఆర్‌డిఎఐ ఆమోదానికి లోబడి ఎప్పటికప్పుడు ఎస్ఎస్‌వి ఫ్యాక్టర్స్‌ని కంపెనీ నిర్ధారిస్తుంది.

## 12. మీరు మీ పాలసీని వాపసు ఇవ్వవచ్చా?

మీరు మీ పాలసీ డాక్యుమెంటును అందుకున్న తేదీ తరువాత తొలి 15 (పదిహేను) రోజుల లోపు ఈ పాలసీ యొక్క నియమ నిబంధనల్లో వేటినైనా మీరు అంగీకరించకపోతే మీరు ఈ పాలసీని వాపసు ఇవ్వవచ్చు. ఒకవేళ మీరు ఈ పాలసీని డిస్టెన్స్ మార్కెటింగ్ పద్ధతిలో కొంటే, మీకు పాలసీ అందిన తేదీ నుంచి 30 (ముప్పై) రోజుల లోపు మీరు పాలసీని వాపసు ఇవ్వవచ్చు. కాకపోతే పాలసీని వాపసు ఇవ్వడానికి గల కారణాలను తెలియజేస్తూ మీరు మాకు రాతపూర్వక అభ్యర్థన పంపవలసి ఉంటుంది, దీని తరువాత దామాషా ప్రాతిపదికన రిస్కు ప్రీమియం మరియు స్టాంపు డ్యూటీ మినహాయించిన తరువాత మేము మీ ప్రీమియంని వాపసు ఇస్తాము.

## 13. పాలసీ కింద మీరు లోన్ తీసుకోవచ్చా?

లేదు, పాలసీని లోన్ సదుపాయం లేదు.

## 14. లైఫ్ అష్యూర్డ్ ఆత్మహత్య చేసుకుంటే ఏమవుతుంది?

పాలసీ ప్రారంభమైన తేదీ నుంచి 12 నెలల లోపు లైఫ్ అష్యూర్డ్ ఆత్మహత్య చేసుకొని, క్లెయిమ్ చేయబడితే, సర్వీసు ట్యాక్స్ మినహా చెల్లించిన ప్రీమియం(ల)లో 80% మొత్తాన్ని మేము చెల్లిస్తాము.

## 15. మీరు ఈ పాలసీని ఎలా సద్వినియోగం చేసుకోవచ్చు?

మీ కుటుంబానికి ఆర్థిక భద్రతను నిరోధిస్తున్న ఏవైనా ఇబ్బందులను అధిగమించడానికి మీకు సహాయపడేందుకు ఇండియాఫస్ట్ లైఫ్ ''ఇన్సూరెన్స్ ఖాతా'' ప్లాన్ రూపొందించబడింది. ఈ ప్లాన్ యొక్క విలక్షణమైన ప్రయోజనాలు ఇవి:

- మీరు మీ సొంత ఇన్సూరెన్స్ ఖాతాను తెరవవచ్చు
- కనీసం ₹500 మరియు గరిష్టంగా ₹15000కి లోబడి మీ ఆదాయ వనరులను బట్టి, మీరు కోరుకున్న లేదా చెల్లించగల మొత్తాన్ని చెల్లించండి.
- కొత్త పాలసీని కొనడం ద్వారా మీ సౌలభ్యం ప్రకారం మీరు చెల్లించగలిగినప్పుడు చెల్లించండి.
- మీ పాలసీ కొనుగోళ్ళ షెడ్యూలును బట్టి మీ ప్రీమియం(ల)ను వాపసు పొందవచ్చు.
- అనేక సింగిల్ ప్రీమియం పాలసీల ద్వారా మీ ఖాతాకు చేర్చడం ద్వారా మీ బీమా కవరేజిని పెంచుకుంటూ ఉండండి.
- ఏదైనా అదనపు చెల్లింపు చేయకపోతే మీరు దేనినీ కోల్పోరు.
- మీ పాలసీ ఎప్పుడూ ల్యాప్స్ అవ్వదు
- పాలసీ/ప్లాన్‌కి రిటర్న్ ఆఫ్ ప్రీమియం వాపసుతో మీ బీమా సొమ్ము పాలసీ/ప్లాన్ మెచ్యూరిటి/వ్యవధి ప్రకారం తగ్గిపోతుంది.

ఈ ప్లాన్ నుంచి మీరు ఎలా ప్రయోజనం పొందగలరనే విషయం ఈ కింద ఇవ్వబడిన కొద్ది ఉదాహరణల సహాయంతో అర్థంచేసుకుందాము:

**ఉదాహరణ 1: మీకు ఇష్టమైనట్లుగా ప్రణాళిక చేసుకోవడం**

మహేష్ అనే రైతు ఆదాయం కోసం వ్యవసాయ పంటలపై ఆధారపడతారు. అతని కుటుంబం మొత్తంలో సంపాదించే వ్యక్తి అతను ఒక్కరే. తాను లేకపోయినప్పటికీ తన కుటుంబం ప్రభావితం కాకూడదనే ఉద్దేశంతో అతను పాలసీని కొన్నారు. ప్రారంభ సంవత్సరాల్లో దీర్ఘ కాలం పాటు మరియు ఆ తరువాతి కాలంలో తగ్గించుకునేలా పెట్టుబడిపెట్టే ప్లాన్‌ని అతను ఎంచుకున్నారు. ఈ పాలసీల ద్వారా మహేష్ మరియు అతని కుటుంబానికి లభించే ప్రయోజనాలు ఇవి:

- మహేష్ తన వద్ద మిగులు ఆదాయం ఎప్పుడు ఉంటే అప్పుడు తన బీమా రక్షణ కల్పించుకోవచ్చు.
- ప్రీమియం చెల్లింపు తేదీని బట్టి అతని ప్రీమియం(ల)న్నీ (సర్వీసు ట్యాక్స్ మినహా) అతను వాపసు పొందుతాడనే హామీ ఉంటుంది.
- అతనికి 50 సంవత్సరాల వయస్సు వచ్చేంత వరకు కొత్త పాలసీలను కొనడం కొనసాగించవచ్చు మరియు 60 సంవత్సరాల వయస్సు వరకు ప్రయోజనాలు పొందవచ్చు. ఈ విధంగా, వృద్ధాప్య వయస్సులో కూడా అతని కుటుంబానికి అనుకోని సంఘటనల నుంచి భద్రత ఉంటుంది.
- ఒకవేళ, 7 మార్చి, 2016న దురదృష్టకర సంఘటన కలిగితే, మహేష్ కుటుంబానికి మొత్తం ₹1,54,000 ఆర్థిక భద్రత ఉంటుంది. ప్రత్యామ్నాయంగా, 2026, 2027, 2028 మరియు 2029 సంవత్సరంలో రిటర్న్ ఆఫ్ ప్రీమియం(ల) నుంచి (సర్వీసు ట్యాక్స్ మినహా) అతనికి మరియు అతని కుటుంబానికి ప్రయోజనం కలుగుతుంది.

| పాలసీ ఆరంభ తేదీ | పాలసీ వ్యవధి | పాలసీ ముగింపు తేదీ | చెల్లించిన ప్రీమియం (₹) | ఒకవేళ మరణం కలిగితే చెల్లించే బీమా సొమ్ము (₹) |
|---|---|---|---|---|
| 02-09-2017 | 10 సంవత్సరాలు | 01-09-2027 | 2,000 | 20,000 |
| 31-03-2018 | 10 సంవత్సరాలు | 30-03-2028 | 3,500 | 35,000 |
| 23-06-2019 | 10 సంవత్సరాలు | 22-06-2029 | 4,000 | 40,000 |
| 07-09-2019 | 7 సంవత్సరాలు | 06-09-2026 | 2,500 | 17,500 |
| 03-08-2020 | 7 సంవత్సరాలు | 02-08-2027 | 2,000 | 14,000 |
| 15-07-2021 | 5 సంవత్సరాలు | 14-07-2026 | 2,000 | 10,000 |
| 31-01-2022 | 5 సంవత్సరాలు | 30-01-2027 | 3,500 | 17,500 |
| మొత్తం బీమా సొమ్ము (మరణం సంభవించే తేదీ నాటికి) | | | | **1,54,000** |




**ఉదాహరణ 2: మీకు వీలున్నప్పుడు చెల్లించండి**

అమిత్ క్యాబ్ డ్రైవర్. క్రమంతప్పకుండా ఆదాయం లభించే ఇతను తన భార్యతో జీవిస్తున్నారు. వేరు కుటుంబం పెట్టుకోవాలనుకుంటున్న అతను తన భార్య పిల్లలకు ప్రతీ రోజూ సాధ్యమైన మేరకు ఆర్థిక భద్రత ఉండాలని కోరుకునేవారు. అవగాహన గల వ్యక్తి, అతను నిరంతరం ఇన్సూరెన్స్ ఖాతాకు చెల్లించే మొత్తాన్ని పెంచుకుంటూ, పెరుగుతున్న తన కుటుంబానికి అనుగుణంగా సర్వోత్తమ స్థాయి కవరేజి చేరుకోవాలన్నది అతని లక్ష్యం. ప్లాన్ నుంచి అతనికి కలిగే ప్రయోజనాలు ఇవి:

- ఈ ప్లాన్ ద్వారా సర్వోత్తమ స్థాయి కవరేజికి చేరుకునేలా అతను ప్రణాళిక చేసుకోవచ్చు
- తన ఇన్సూరెన్స్ ఖాతాకు కొత్త పాలసీని చేసే ప్రతీ సారి పెరిగిన కవరేజితో ప్రయోజనం పొందుతారు.
- అతను కొత్త పాలసీని చేర్చలేకపోయినప్పటికీ, మరుసటి సంవత్సరం, అతనికి మరియు అతని కుటుంబ సభ్యులకు పూర్వ పాలసీల రిస్కు నుంచి భద్రత ఉంటుంది.
- 30 మే, 2022న ఏదైనా అనుకోని సంఘటన జరిగితే, మొత్తం ₹5,12,500 బీమా సొమ్ముతో అమిత్ కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుంది. ఒకవేళ అతను పాలసీ వ్యవధి ముగిసేంత వరకు జీవించివుంటే, అతను తన పాలసీల నుంచి ప్రీమియంని క్రమంతప్పకుండా తిరిగి పొందుతారు (సర్వీసు ట్యాక్స్ మినహా).
- తన కోసం సరైన ప్లాన్ కొన్నాననే విషయంలో సంతోషంగా ఉన్నాను: ''బియాజ్ బీమా, మూల్ వసూలు''

| పాలసీ ఆరంభ తేదీ | పాలసీ వ్యవధి | పాలసీ ముగింపు తేదీ | చెల్లించిన ప్రీమియం (₹) | ఒకవేళ మరణం కలిగితే చెల్లించే బీమా సొమ్ము (₹) |
|---|---|---|---|---|
| 14-06-2017 | 5 సంవత్సరాలు | 13-06-2022 | 10,000 | 50,000 |
| 20-11-2017 | 5 సంవత్సరాలు | 19-11-2022 | 15,000 | 75,000 |
| 02-02-2019 | 5 సంవత్సరాలు | 01-02-2024 | 6,000 | 30,000 |
| 14-09-2019 | 5 సంవత్సరాలు | 13-09-2024 | 11,000 | 55,000 |
| 20-10-2019 | 5 సంవత్సరాలు | 19-10-2024 | 9,000 | 45,000 |
| 27-01-2021 | 5 సంవత్సరాలు | 26-01-2026 | 15,000 | 75,000 |
| 23-02-2021 | 5 సంవత్సరాలు | 22-02-2026 | 2,500 | 12,500 |
| 17-03-2022 | 5 సంవత్సరాలు | 16-03-2027 | 10,000 | 50,000 |
| 05-04-2022 | 5 సంవత్సరాలు | 04-04-2027 | 9,000 | 45,000 |
| 01-05-2022 | 5 సంవత్సరాలు | 30-04-2027 | 15,000 | 75,000 |
| మొత్తం బీమా సొమ్ము (మరణం సంభవించే తేదీ నాటికి) | | | | **5,12,500** |



**ఉదాహరణ 3: పెర్‌పెచ్యువల్ ఖాతా – నిబద్ధత లేకుండా కట్టుబడివుండటం!**

రోహిత్ ఫ్రీలాన్స్ రచయిత. అతను ఎల్లప్పుడూ ప్రయాణాలు చేస్తుంటారు మరియు జీవన విధానాన్ని పూరించే ఆర్థిక ప్రొడక్ట్‌లను ఇష్టపడుతుంది. ప్రస్తుత కాలంలో, అత్యధిక మంది ప్రజలు ఉద్యోగాలు మరియు గ్యారంటీడ్ ఆదాయం విషయంలో అనిశ్చితి కారణంగా దీర్ఘకాలం పాటు బద్ధులు కావడానికి సంకోచిస్తుంటారు, కానీ ఇలాంటి వాటికి సన్నద్ధమవ్వడం రోహిత్‌కి ఇష్టం. స్వల్ప కాలంలో చేసిన కొద్ది పాటి కృషితో దీర్ఘ కాలానికి ప్రణాళిక చేసుకున్నారు.

ఇండియాఫస్ట్ లైఫ్ "ఇన్సూరెన్స్ ఖాతా" ప్లాన్‌ని కొనడం ద్వారా అతను పొందే విలక్షణమైన ప్రయోజనాలు ఇవి:

- ప్రీమియంని క్రమంతప్పకుండా చెల్లించవలసిన అవసరం లేనందున అతని జీవన విధానం మరియు ఆదాయానికి అనుగుణంగా ప్లాన్ ఉంటుంది.
- మొబైల్ అప్లికేషన్ సహాయంతో, సౌలభ్యంగా ఉన్నప్పుడు, ఇష్టమొచ్చినప్పుడు అతను దీన్ని కొనవచ్చు. తన జీవిత రక్షణను పెంచుకునేందుకు అతను అనేక పాలసీలు కూడా కొనవచ్చు.
- రోహిత్‌కి 21 నవంబరు, 2013న ఏదైనా దురదృష్టకర సంఘటన కలిగితే, అతని కుటుంబానికి మొత్తం ₹2,77,000 బీమా సొమ్ము లభిస్తుంది లేకపోతే, అతను తాను చెల్లించిన ప్రీమియంలను షెడ్యూలు చేసిన విధంగా 2024, 2025, 2027, 2029 మరియు 2032 సంవత్సరంలో వాపసు పొందుతారు.

| పాలసీ ఆరంభ తేదీ | పాలసీ వ్యవధి | పాలసీ ముగింపు తేదీ | చెల్లించిన ప్రీమియం (₹) | ఒకవేళ మరణం కలిగితే చెల్లించే బీమా సొమ్ము (₹) |
|---|---|---|---|---|
| 15-08-2017 | 7 సంవత్సరాలు | 14-08-2024 | 15,000 | 1,05,000 |
| 17-11-2017 | 10 సంవత్సరాలు | 16-11-2027 | 5,000 | 50,000 |
| 16-01-2020 | 5 సంవత్సరాలు | 15-01-2025 | 10,000 | 50,000 |
| 08-07-2022 | 10 సంవత్సరాలు | 07-07-2032 | 4,000 | 40,000 |
| 04-08-2022 | 5 సంవత్సరాలు | 03-08-2027 | 5,000 | 25,000 |
| 02-10-2022 | 7 సంవత్సరాలు | 01-10-2029 | 1,000 | 7,000 |
| మొత్తం బీమా సొమ్ము (మరణం సంభవించే తేదీ నాటికి) | | | | **2,77,000** |



**16. రిబేట్ నిషేధం:**

బీమా చట్టం 1938లోని సెక్షన్ 41లో గల , ఎప్పటికప్పుడు చేసిన సవరణలు, నిబంధనల ప్రకారం. మరిన్ని వివరాలకు దయచేసి మా వెబ్‌సైట్ www.indiafirstlife.com చూడండి.

**17. మోసం మరియు తప్పుగా సమర్పించుట:**

బీమా చట్టం 1938లోని సెక్షన్ 45లో గల , ఎప్పటికప్పుడు చేసిన సవరణలు, నిబంధనల ప్రకారం. మరిన్ని వివరాలకు దయచేసి మా వెబ్‌సైట్ www.indiafirstlife.com చూడండి.

**18. ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ గురించి**

ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనేది బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రా బ్యాంక్ మరియు లీగల్ అండ్ జనరల్ (యుకె) మధ్య జాయింట్ వెంచర్. బ్యాంక్ ఆఫ్ బరోడా దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటి. భారతదేశ వ్యాప్తంగా దీనికి 5200 బ్రాంచిల నెట్‌వర్క్ ఉంది మరియు ప్రపంచవ్యాప్తంగా 24 దేశాల్లో 100కి పైగా బ్రాంచిలు ఉన్నాయి. ఈ ఆర్థిక సంస్థ 100 సంవత్సరాలకు పైగా పురాతనమైనది మరియు ఆర్థిక వివేకం, కార్పొరేట్ గవర్నెన్స్ మరియు మరీ ముఖ్యంగా మీ లాంటి అమూల్యమైన కస్టమర్ల విశ్వాసంపై నిర్మించబడింది. ఆంధ్రా బ్యాంక్ భారతీయ కస్టమర్లకు 90 సంవత్సరాలకు పైగా సేవలందిస్తోంది మరియు ప్రస్తుతం 2500కి పైగా బ్రాంచిల నెట్‌వర్క్ ఉంది. ఈ బ్యాంక్ తన అమూల్యమైన ఖాతాదారుల కోసం ఉత్తమ శ్రేణి డిపాజిట్ మరియు లెండింగ్ స్కీమ్‌లను అభివృద్ధి చేసింది. ఉభయ బ్యాంకులూ జాతీయం చేయబడ్డాయి మరియు వాటి ఖాతాదారులకు ఉత్తమ శ్రేణి ప్రొడక్ట్‌లు మరియు సర్వీసులు అందిస్తున్నాయి.
లీగల్ అండ్ జనరల్ అనేది 175 సంవత్సరాలకు పైగా వారసత్వంతో యుకెలోని అగ్రగామి ఆర్థిక సంస్థల్లో ఒకటిగా ఉంది. యుకె వ్యాప్తంగా ఇది 5.5 మిలియన్‌ల మందికి పైగా ఖాతాదారులకు లైఫ్ అష్యూరెన్స్, పెన్షన్‌లు, పెట్టుబడులు మరియు సాధారణ బీమా ప్లాన్‌లు అందిస్తోంది. ఇది భారతదేశానికి సుసంపన్నమైన ఫండ్ నిర్వహణ మరియు బీమా అనుభవం తీసుకొస్తోంది.

**అనుబంధం ఎ**

జీఎస్‌వి ఫ్యాక్టర్స్ ఈ కింది పట్టిక ప్రకారం ఉంటాయి:

సర్వీసు ట్యాక్స్, అదనపు ప్రీమియం మరియు రైడర్ ప్రీమియం మినహా, ఏవైనా ఉంటే, చెల్లించిన సింగిల్ ప్రీమియంపై జీఎస్‌వి ఫ్యాక్టర్ వర్తిస్తుంది.

| పాలసీని సరెండర్ చేసిన సంవత్సరం | పాలసీ వ్యవధి: 5 సంవత్సరాలు | పాలసీ వ్యవధి: 7 సంవత్సరాలు | పాలసీ వ్యవధి: 10 సంవత్సరాలు |
|---|---|---|---|
| 1 | 70% | 70% | 70% |
| 2 | 70% | 70% | 70% |
| 3 | 70% | 70% | 70% |
| 4 | 90% | 75% | 75% |
| 5 | 90% | 75% | 75% |
| 6 | వర్తించదు | 90% | 80% |
| 7 | వర్తించదు | 90% | 80% |
| 8 | వర్తించదు | NA | 85% |
| 9 | వర్తించదు | NA | 90% |
| 10 | వర్తించదు | NA | 90% |

డిస్క్లెయిమర్: అథారిటి వద్ద దాఖలు చేసిన ప్రొడక్ట్ విశిష్టతలకు అనుగుణంగా సేల్స్ బ్రోచర్ ఉంటుంది. పన్ను మినహాయింపులు ఎప్పటికప్పుడు మార్పుకు లోబడి ఉంటాయి. మీ ట్యాక్స్ కన్సల్టెంట్‌ని సంప్రదించవలసిందిగా మీకు సలహా అవ్వబడుతోంది. ప్రొడక్ట్ పేరు: ఇండియాఫస్ట్ లైఫ్ ''ఇన్సూరెన్స్ ఖాతా'' ప్లాన్, ప్రొడక్ట్ UIN 143N031V01, ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఐఆర్‌డిఎఐ రిజిస్ట్రేషన్ నం. 143. రిజిస్టర్డు మరియు కార్పొరేట్ కార్యాలయం చిరునామా: 301, 'బి' వింగ్, ద క్యూబ్, ఇన్ఫినిటి పార్క్, దిండోషి-ఫిలిమ్ సిటి రోడ్డు, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400 097. www.indiafirstlife.com 5667735కి <LIFE> ఎస్ఎంఎస్ చేయండి. ఎస్ఎంఎస్ చార్జీలు వర్తిస్తాయి. పైన ప్రదర్శించిన వ్యాపార చిహ్నం మెస్సర్స్ బ్యాంక్ ఆఫ్ బరోడా, మెస్సర్స్ ఆంధ్రా బ్యాంక్ మరియు మెస్సర్స్ లీగల్ అండ్ జనరల్‌కి చెందినది మరియు లైసెన్స్ కింద ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఉపయోగించుకుంటోంది. CIN: U66010MH2008PLC183679. టోల్ ఫ్రీ నం – 1800 209 8700. Advtg. Ref. No.: IndiaFirst Life "INSURANCE KHATA" Plan/Brochure/Tel/001

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పిత/మోసపూరిత ఆఫర్‌ల విషయంలో జాగ్రత్త వహించండి

ఐఆర్‌డిఎఐ ప్రజలకు స్పష్టంచేయునది ఏమనగా

- ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు ఏవైనా బీమా లేదా ఆర్థిక ప్రొడక్ట్‌ల విక్రయం లాంటి కార్యకలాపాలు చేయదు లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టదు.
- ఐఆర్‌డిఎఐ బోనస్ ఏమీ ప్రకటించదు. ఇలాంటి ఫోన్ కాల్స్ అందుకునే ప్రజలను ఫోన్ కాల్ నంబరు వివరాలతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది.

A Joint Venture of

Bank of Baroda Legal & General Andhra Bank

IndiaFirst
LIFE INSURANCE